# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి :02 సంచిక :64 శనివారం 29-11-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడాలి



**గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడాలి ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్....**

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: - గామపంచాయతీ ఎన్నికల నామినేషన్ సందర్భంగా తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, తెలకపల్లి క్లస్టర్లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి తెలకపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలకపల్లి, రాకొండ, రామ్ రెడ్డి పల్లి, కమ్మ రెడ్డి పల్లి దాసు పల్లి, గౌరెడ్డిపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, గట్టునెల్లికుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలకు వంద మీటర్ల పరిదిలో ఎవరూ గుంపులుగా రాకుండా చూసుకో వాలని రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులక పలు సలహాలు సూచనలు అందజేసారు.తరువాత తెలకపల్లి మండలంలోని 7 క్లస్టర్లలో 28 గ్రామ పంచాయతీల్లో 28 సర్పంచ్ ఎన్నికలు,260 వార్డులకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పక్కగా ఏర్పాటు చేయాలని ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పారదర్శకమైన వాతావరణాన్ని కల్పించాలని ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కీ సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పి విజ్ఞప్తి చేశారు.

## అణగారిన వర్గాల కోసం పూలే రాజీలేని పోరాటం.

-బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే.
-కోదాడలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి.
-కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 28 ( గురునాథం జిల్లా బ్యూరో) :- మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ని శుక్రవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ రోడ్డులోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం చివరి వరకు రాజీలేని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యే నవ నాగరికతకు పునాది అని ఆయన చేసిన బోధన నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆ మహాత్ముడి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు, కాంపాటి. శ్రీను, పంది తిరుపతయ్య, గంధ రంగయ్య, కత్తి సైదులు, బాజన్, కాంపాటి పుల్లయ్య, పిడమర్తి గాంధీ, పాలడుగు సంజీవ్, గంధం జాని, కుడుముల రాంబాబు, ఖాజా గౌడ్, కారుమంచి శ్రీనివాసరావు, దాదావాలి, ఫిరోజ్, రఫీ, పిడతల శ్రీను, రజని, కుడుముల రాజు, గండెపంగు రవి, వీరబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ డిఎస్పి కి ఘన సత్కారం, మరియు అభినందనలు

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 28 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్. శ్రీనివాస రెడ్డికి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు. ఈ సందర్భంగా ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ, కోదాడ, మరియు కోదాడ పట్టణ పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల కు విఘాతం కలగకుండా ప్రజలకు మీ సహాయ సహకారాలు అందిస్తారని, లాండ్ అండ్ ఆర్డర్ విషయంలో ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వేమూరి విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, విజయమ్మ, తదితరులు పాల్గొని డి.ఎస్.పి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## విద్యార్థులు రూపొందించిన "మిస్టికల్ మేలాంజ్"

**ఫీనిక్స్ అరేనాలో ఐ ఐ హెచ్ ఎం హైదరాబాద్ విద్యార్థులు రూపొందించిన ఇండో - ఫ్రెంచ్ వంటక / సాంస్కృతిక వేడుక "మిస్టికల్ మేలాంజ్"....**

**జయేష్ రంజన్ , ఫ్రాన్స్ డిప్యూటీ కాన్సుల్ పాస్కల్ లోరో ముఖ్య అతిథులుగా హాజరు**

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: - హైదరాబాద్, నవంబర్ 28, 2025: ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ హైదరాబాద్, ఇండో - ఫ్రెంచ్ వంటక మరియు సాంస్కృతిక సాయంత్రం "మిస్టికల్ మేలాంజ్" ను నవంబర్ 29న హెచ్ ఐ టి ఈ సి సిటీ ఫీనిక్స్ అరేనాలో నిర్వహించడానికి సిద్ధమైంది.మూడో సంవత్సరం చదివే 70 మందికి పైగా విద్యార్థులు రూపొందించిన ఈ వార్షిక కులీనరీ షోలో, హోటల్ మేనేజ్మెంట్ నైపుణ్యాలను ప్రతిబింబించే 40 పైగా రుచికర వంటకాలను 400 మందికి పైగా అతిథులకు.వి ఐ పి లు, తల్లిదండ్రులు మరియు ఇతరులకుఅందించనున్నారు.ఫ్రెంచ్ గాస్ట్రోనమీ మరియు భారతీయ వంటక కళలకి అపూర్వ సమ్మేళనాన్ని ప్రధానంగా ముందుకు తెచ్చే ఈ కార్యక్రమం, అతిథ్య మరియు సాంస్కృతిక రంగాల ప్రముఖులను ఒక వేదికపైకి తీసుకురానుంది.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. హైదరాబాద్ అంతటా ఉన్న సీనియర్ హోటిలియర్లు, అతిథ్య రంగ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు కూడా పాల్గొననున్నారు.ఈ వేడుకకు వేదిక భాగస్వామ్యం అందించిన ఫీనిక్స్ గ్రూప్ హైదరాబాదు చైర్మన్ ఎమిరిటస్ సురేష్ చుక్కపల్లి కి ఐ ఐ హెచ్ ఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.ఇందో%-%ఫ్రెంచ్ అనుసంధానానికి మరింత మెరుగులు దిద్దుతూ, ఫ్రాన్స్ డిప్యూటీ కాన్సుల్ /హెడ్ ఆఫ్ బ్యూరో డే ఫ్రాన్స్ శ్రీ పాస్కల్ లోరో కూడా కార్యక్రమానికి హాజరుకానున్నారు.కార్యక్రమం సందర్భంగా ఐ ఐ హెచ్ ఎం హోటల్ స్కూల్ చైర్మన్, అతిథ్య రంగంలో అనుభవజ్ఞుడైన డా. సుబోర్నో బోస్ "హాస్పిటాలిటీ అనేది కేవలం ఒక పరిశ్రమ కాదుబీ అది మానవ సంబంధాల వేడుక. నైపుణ్యం, దయ, ప్రపంచ దృష్టితో ముందుకు నడిపే ప్రొఫెషనల్‌లను తీర్చిదిద్దడమే ఐ ఐ హెచ్ ఎం లక్ష్యం. విద్యలో ఉత్తమత అనేది మాకు ఒక రోజువారీ నియమం." అన్నారుఅలాగే, "భవిష్యత్తులో సేవతో పాటు నవాతనాన్ని కలగలిపినవారికే అతిథ్య రంగంలో ముందంజ ఉంటుంది. భారతీయ అతిథ్య వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే నాయకులను ఐ ఐ హెచ్ ఎం తయారు చేస్తోంది." అని పేర్కొన్నారు.ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను ఐ ఐ హెచ్ ఎం హోటల్ స్కూల్ కులీనరీ డైరెక్టర్ చెఫ్ సంజయ్ కాక మరియు ఐ ఐ హెచ్ ఎం హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ మిస్టర్ ఎర్నెస్ట్ ఇమ్మాన్యుయేల్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు నిర్వహిస్తున్నారు. ఇటువంటి ఉత్సవాలు విద్యార్థులను ఉద్యోగ ప్రావీణ్యానికి సిద్ధం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. సాయంత్రం కోసం విద్యార్థి చెఫ్‌లు రూపొందించిన ప్రత్యేక ఇండో%-%ఫ్రెంచ్ మెనూలో బ్రోషెట్స్ డ్యూ చెఫ్ అనే ఇండో%-%ఫ్రెంచ్ స్టైల్ గ్రిల్డ్ స్క్యూయర్లు, తాజా పాస్తాతో లైవ్ పాస్తా స్టేషన్, చికెన్ టిక్కా వోలో-వాంట్స్, ఆబెర్జిన్ పార్మెసాన్ ఓ ఫోర్ వంటి భారతీయ-యూరోపియన్ రుచుల సమ్మిళితం అతిథులకు అందించబడుతుంది. ఈ విందు, సాంస్కృతిక మార్పిడి మరియు ప్రముఖుల పాల్గొనడం కలిసి "మిస్టికల్ మేలాంజ్" ను ఈ సీజన్‌లో హైదరాబాద్‌లో అత్యంత ప్రత్యేకమైన కులీనరీ ఈవెంట్‌గా నిలబెడతాయి అని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి... సోంపంగి అఖిల్.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 28 ( గురునాథం జిల్లా బ్యూరో) :- ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే నిలిపివేయాలని కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు .మారేడుమిల్లి అడవుల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని అన్నారు. కేంద్రంలోని మోడీ అమిత్ షా ల ప్రభుత్వం మధ్య భారతంలో హత్యాకాండ చేస్తున్నదని వారు విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ప్రభుత్వం కలిసి నిరాయుధులుగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు హిడ్మా, టెక్ శంకర్ తో పాటు 13 మందిని ఆంధ్రప్రదేశ్లో అరెస్టు చేసి మారేడుమిల్లి అడవుల్లో బూటకపు ఎన్‌కౌంటర్లో చంపివేశారని వారు ఆరోపించారు.అడవి ప్రాంతంలో ఉన్న ఖనిజ సహజ సంపదలను సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలకు దేశ బడా కార్పొరేట్లకు అప్పగించడం కోసమే ఈ నరమేధాన్ని చేస్తున్నదని వారన్నారు. రాజ్యాంగం లోని 5,6వ షెడ్యూల్ లను ను ఉల్లంఘించి ఆదివాసి హక్కులను హరించి ఈ దారుణానికి పాల్పడుతున్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్ ను ఆపేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి

- క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు సాధన చేసి తిరిగి విజేతలు గా నిలవాలి.
- సీసీ ఆర్ లో జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం.
- జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించి కోదాడ కు వన్నెతెచ్చిన సిసిఆర్ విద్యా నిలయం యాజమాన్యం అభినందనీయం.
- క్రీడా విజేతలకు బహుమతుల పంపిణీలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి.






క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 28 ( గురునాథం జిల్లా బ్యూరో ) క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు ఓటమికి కుంగి పోకుండా తిరిగి సాధన చేసి విజేతలు గా నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసిఆర్ విద్యానిలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 19వ సిఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీల విజేత లకు బహువ-ుతులు అందజేసి మాట్లాడారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించి సీసీ ఆర్ విద్యా నిలయం కోదాడ కు జాతీయ స్థాయి లో వన్నె తెచ్చిందని కొనియాడారు. సిసిఆర్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయ-ుమన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తి నీ కలిగి ఉండడమే ప్రధానం అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. కాగా తమిళం మాట్లాడి తమిళ నాడు రాష్టం క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. క్రీడా కారులకు తన వంతు సహకారం అందిస్తున్నారు. విద్యా సంస్థలు విలువల తో కూడిన విద్యను అందించడం తో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో విలువలు, క్రమ శిక్షణ అలవడు తాయన్నారు. కాగా పాఠశాల యాజ మాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కాగా గత నాలుగు రోజులుగా హెూరీ గా జరిగిన జాతీయ స్థాయి క్రీడలకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లనుండి 29పాఠశాల ల నుండి 1450మంది కబడ్డి,వాలీబాల్, హ్యాండ్ బాల్, త్రో బాల్, బాస్కెట్ బాల్, స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ప్రాతినిధ్యం వహించారు. ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శౌరీలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆల్ఫోన్సా, సిస్టర్ నక్షత్రం, సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ ఇరుదయం జూలియట్, సిస్టర్ విజయ ఫాదర్ ఫజోసాఫ్ రెడ్డి పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్ జ్యోతి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్,బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, లామ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘అఖండ 2’ రిలీజ్ టీజర్...



అఖండ 2 మాసివ్ తాండవం రిలీజ్ టీజర్ వచ్చేసింది! బాలయ్య అఘోరా విశ్వ-రూపం, బోయపాటి మార్క్ ఎలివేషన్స్, థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అదిరిపోయాయి. చెడును నాశనం చేసే నటసింహం గర్జన, పవర్ ఫుల్ డైలాగులు, అదిరిపోయే ఫైట్స్ తో సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది ఈ మాసివ్ టీజర్. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేష-న్‌లో వస్తున్న పాన్ ఇండియా మూవీ ‘అఖండ 2: తాండవం’. బ్లాక్ బస్టర్ ‘అఖండ’ సీక్వెల్ గా తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే బయటకు వచ్చిన టీజర్, ట్రైలర్, సాంగ్స్, పోస్టర్లు.. అన్నీ అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా మాసివ్ తాండవం టీజర్ రిలీజ్ చేశారు. అతను చెడుతో పోరాడడు, దానిని నాశనం చేస్తాడు అంటూ వచ్చిన నిమిషం నిడివి ఉన్న ఈ వీడియో అలరిస్తోంది. “భారత్ ని కొట్టాలంటే అక్కడి మూలాలను అడ్డంపెట్టుకునే కొట్టాలి” అనే డైలాగ్ తో ప్రారంభమైన ‘అఖండ 2’ మాసివ్ తాండవం టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. అఘోరాగా బాలయ్య విశ్వరూపం చూపించారు. “కొండల్లో తొండలు తిని బ్రతికే మీరెక్కడ.. ప్రతీ కొండని క్షేత్రంగా మార్చి పూజించే మేమెక్కడ’ అంటూ పవర్ ఫుల్ డైలాగ్ తో అలరించారు. త్రిశూలం, గదలతో రామ్ లక్షణ్ కంపోజ్ చేసిన ఫైట్స్ ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందిస్తున్నాయి. బోయపాటి మార్క్ ఎలివేషన్స్ చూపిస్తే.. ఎస్. థమన్ ఎప్పటిలాగే తన బ్యాగ్రౌండ్ స్కోర్ తో తాండవం చేశాడు. విజువల్స్, గ్రాఫిక్స్ కూడా బాగున్నాయి. ఆది పినిశెట్టి, హర్షాలీ కూడా ఈ టీజర్ లో కనిపించారు.

# కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఆగదు



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 28 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- ఏపూరి రాజు మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి , ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్ మాదిగలు మాట్లాడుతూ చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ పోలీసుల చిత్రహింసల వల్ల మృతి చెందిన మాదిగ బిడ్డ కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అలాగే ఈ చర్యకు పాల్పడ్డ పోలీస్ అధికారులు వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ కార్యచరణకై ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జి వి వి గార్డెన్ , అయ్యప్ప టెంపుల్ ఎదురుగా సూర్యాపేట లో జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ “ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు విచ్చేస్తున్నారు కాబట్టి కోదాడ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులతో పాటు కార్యకర్తలు సకాలంలో హాజరు కాగలరని తెలియజేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు కర్ల రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించడంతోపాటు నిజనిర్ధారణ చేయడానికి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఎంఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వీరేశం, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక జయకర్ ల తోపాటు న్యాయవాద బృందం విచ్చేయడం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు సోమపంగు సురేష్, ఎమ్మార్పీఎస్ పట్టా నాయకులు రాయల గోపి, బొర్ర ఆది నారాయణలు తదితరులు పాల్గొన్నారు.

# బన్నీ ఖాతాలో మరో పాన్ ఇండియా మూవీ...



పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ వరుస భారీ ప్రాజెక్టులతో దూ-సుకుపోతున్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్‌లో బన్నీ బిజీగా ఉన్నాడు. ఇదే సమ-యంలో స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ చెప్పిన కథ బన్నీకి నచ్చడంతో, 2026 చివర్లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందని తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించబోయే ఈ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ సంగీతం అందించనున్నాడు. అట్లీ సినిమా పూర్తయ్యాక లోకేష్‌తో ప్రాజెక్ట్, ఆ తర్వాత 2027లో పుష్ప 3లో నటించనున్నారు. వరుస పాన్ ఇండియా సినిమాలతో బన్నీ లైన్‌అప్‌పై అభిమానులు భారీగా ఎగ్జైట్ అవుతున్నారు. ఇటీవలే ‘పుష్ప 2’తో దేశవ్యాప్తంగా సంచలన హైప్ సృష్టించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు సౌత్ ఇండియా కాదు పాన్ ఇండియా రేంజ్‌లో అత్యంత డిమాండ్ ఉన్న స్టార్‌గా నిలిచాడు. తన స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ ఎనర్జీ, క్యారెక్టరైజేషన్ అన్నీ కలిసి బన్నీని అల్టిమేట్ క్రౌడ్ పుల్లర్‌గా మార్చాయి. స్టార్ దర్శకులు, నిర్మాతలు కూడా తనతో సినిమా చేయడానికి క్యూలో నిలిచే స్థాయికి చేరుకున్నారు. పుష్ప 2తో గ్లోబల్ మార్కెట్‌లో సత్తా చాటిన అల్లు అర్జున్ ఇకపై తీసుకునే ప్రతి ప్రాజెక్ట్ కూడా భారీ అంచనాలతోనే ముందుకు సాగుతోంది. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఒక భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తుండటం ఇప్పటికే నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా మారింది. అట్లీ సినిమా అనగానే మాస్, స్టైల్, భావోద్వేగం అన్నీ ఒక ప్యాకేజీగా ఉంటాయి. ‘జవాన్’తో వెయ్యి కోట్ల రూపాయల డైరెక్టర్‌గా ఆవిర్భవించిన అట్లీ.. బన్నీతో తీస్తోన్న మూవీ పాన్ ఇండియా స్థాయిలో హైప్ సృష్టిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే 50 శాతం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. అట్లీ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా భారీ స్కేల్‌లో తెరకెక్కుతూ, బన్నీ కెరీర్‌లో మరో మైలు రాయిగా నిలవనుందన్న నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా అల్లు అర్జున్ తర్వాతి ప్రాజెక్ట్‌గా మరో పెద్ద సంచలనం రాబోతుందనే వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. తమిళ ఇండస్ట్రీలో వరుస సూపర్ హిట్లు ఇచ్చి తన ప్రత్యేక యూనివర్స్‌తో హైప్ క్రియేట్ చేసిన లోకేష్ కనగరాజ్ ఇప్పుడు టాలీవుడ్ బాట పట్టనున్నాడట. లేటెస్ట్ టాక్ ప్రకారం, లోకేష్ కనగరాజ్ ఇటీవల అల్లు అర్జున్‌కు ఒక శక్తివంతమైన కథను వినిపించగా ఆయనకు చాలా బాగా నచ్చిందట. దీంతో బన్నీ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే ప్రచారంతో కోలీవుడ్, టాలీవుడ్లో చర్చనీయాంశమైంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మించబోతున్నట్లు ఇండస్ట్రీ సర్కిల్స్ చెబుతున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ మ్యూజిక్ అందిస్తాడన్న వార్త మరింత ఎగ్జైట్‌మెంట్ క్రియేట్ చేస్తోంది. షూటింగ్ 2026 చివర్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. లోకేష్ యాక్షన్ డిజైన్, బన్నీ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే భారీ విజువల్ ఫైర్‌వర్క్స్‌గా మారనున్నాయనే అంచనాలు ఇప్పటికే మొదలయ్యాయి. లోకేష్ తన యూనివర్స్ (%హాజఖ%) శైలిలో కథ తీసుకెళ్తారా? లేక పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో వస్తారా? అనే ఆసక్తి ఫ్యాన్స్‌లో పెరుగుతోంది.అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ లోకేష్ ప్రాజెక్ట్‌లో బిజీ కాబోతున్నాడట. ఈ చిత్రం 2027లో విడుదలయ్యే అవకాశముందని తెలుస్తోంది. లోకేష్ సినిమా తర్వాత అత్యంత ఆసక్తికరమైన ‘పుష్ప 3’ పనుల్లోకి అల్లు అర్జున్ వెళ్లనున్నాడనే టాక్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. దీంతో బన్నీ వరుసగా మూడు పాన్ ఇండియా భారీ ప్రాజెక్టులకు కమిట్ అవ్వడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేపుతోంది. మొత్తమ్మీద అల్లు అర్జున్ కెరీర్ ప్రస్తుతం టాప్ స్పీడులో ఉంది.

# ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ ఫస్ట్ డే కలెక్షన్స్...




రామ్ పోతినేని నటించిన ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ నవంబర్ 27న విడుదలై పాజిటివ్ టాక్ సంపాదించింది. రామ్ ఎనర్జీ, భాగ్యశ్రీ బోర్సే నటన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలి రోజు వరల్డ్‌వైడ్‌గా రూ.4.25 కోట్ల షేర్, రూ.7.5 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో రూ.2.75 కోట్ల షేర్, ఓవర్సీస్‌లో వి275ఖ ఓపెనింగ్‌తో రామ్ కెరీర్‌లో హయ్యెస్ట్ డేగ వన్ రికార్డు నమోదైంది. మొత్తం రూ.27 కోట్ల బిజినెస్ చేసిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్‌కు రూ.28 కోట్ల షేర్ అవసరం. పాజిటివ్ టాక్ కారణంగా వీకెండ్‌లో కలెక్షన్లు గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. చాలాకాలంగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని ‘ ఆంధ్రా కింగ్ తాలూకా ’ చిత్రంతో నవంబర్ 27న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ‘బయోపిక్ ఆఫ్ ఫ్యాన్’ అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన తొలిరోజే పాజిటివ్ టాక్ అందుకుంది. గత మూడు సినిమాలతో నిరాశపరిచిన రామ్ ఈసారి మాస్, ఎమోషన్, యూత్ కనెక్ట్ ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో ఉన్న కథను ఎంచుకోవడం ఆయనకు ప్లస్ అయింది. రామ్ ఎనర్జీ, డైలాగ్ డెలివరీ, స్క్రీన్‌పై చూపించిన విజన్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే నటన కూడా ప్రేక్షకులను మెప్పించింది. దర్శకుడు మహేశ్ బాబు .పి కంటెంట్‌పై నమ్మకంతో తీసిన ఈ చిత్రంలో రామ్ కెరీర్‌లోని పాత మాస్ వైబ్ కనిపిస్తోందనటంలో సందేహం లేదు. ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ రావడంతో ఓపెనింగ్స్‌పై కూడా దృష్టి పడింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.27 కోట్ల థియేట్రికల్ బిజినెస్ చేసిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ చేరాలంటే రూ.28 కోట్ల షేర్ అవసరం. ట్రేడ్ రిపోర్టుల ప్రకారం మొదటి రోజే వరల్డ్ వైడ్ రూ.4.25 కోట్ల షేర్, రూ.7.65 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో రూ.2.75 కోట్ల షేర్, రెస్టాఫ్ ఇండియాలో రూ.25 లక్షలు, ఓవర్సీస్‌లో రూ.1.25 కోట్ల షేర్ రాబట్టింది. ఈ లెక్కలు రామ్ తాజా మార్కెట్‌కు అనుగుణంగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు పేర్కొంటున్నా.. టాక్‌తో పోలిస్తే తక్కువేనని చెప్పాలి. ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ చిత్రం గుంటూరులో రూ.10 లక్షలు షేర్, తూర్పు గోదావరిలో రూ.11 లక్షల షేర్, కృష్ణా జిల్లాలో రూ.20 లక్షల గ్రాస్, పశ్చిమ గోదావరిలో రూ.16.20 లక్షలు, ఉత్తరాంధ్రలో రూ.30 లక్షల షేర్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇంకో విషయం ఏమంటే... ఓవర్సీస్‌లో ఈసారి రామ్ బలమైన ఓపెనింగ్ సాధించాడు. నార్త్ అమెరికాలో మొదటి రోజే 275ఖ డాలర్లు వసూలు చేసి రామ్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ ఓపెనింగ్ రికార్డు క్రియేట్ చేసింది. గురువారం వర్కింగ్ డే అయినప్పటికీ, మంచి మౌత్ టాక్ కారణంగా ఆశించిన దానికంటే మెరుగైన ఫలితం రావడం టీమ్‌కు ఉత్సాహాన్నిచ్చింది. వరల్డ్ వైడ్ డే-1 గ్రాస్ కలెక్షన్స్ సుమారు రూ.7.5 కోట్లతో ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ బాక్సాఫీస్ వద్ద తన పదును చూపించింది. రామ్, దర్శకుడు మహేశ్ ఇద్దరూ కొన్ని ప్రాంతాల్లో రైట్స్‌ను స్వయంగా కొనుగోలు చేయడం కూడా ఈ చిత్రంపై ఉన్న నమ్మకాన్ని చూపిస్తోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com